నర్మెట, బచ్చన్నపేట మండలం కొడవటూరు, లింగాలఘనపురం, రఘునాథపల్లి మండలంలోని కోమాళ్ల ప్రాథమిక పాఠశాలలో ఐలమ్మ చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సంఘాల నాయకులు, అధికారులు తదితరులు

విప్లవాగ్ని చాకలి ఐలమ్మ

- ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- పోరాట స్ఫూర్తికి ప్రతీక: కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఊరూరా ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

జనగామ, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ) : భూమి తన దేనని..పండించిన పంట తనదేనంటూ మాటల్ని తూటాలుగా మలిచి ఆనాటి దొరలతో పోరాడిన తెలంగాణ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు జరిగాయి. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, జిల్లా రజక సంఘం నాయకులు పాల్గొని ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ తెలంగాణ ధిక్కార స్వరానికి నిలువుటద్దం.. మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత, వీర వనిత చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను అన్ని తరగతుల పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. భూపోరాటం నుంచి సాయుధ పోరాటం వరకు చాకలి ఐలమ్మ చేసిన కృషి మనకు ఆదర్శమని, ఆమెను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ తొలి భూపోరాటం, తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొంన చాకలి ఐలమ్మ ప్రతిఒక్కరికి స్ఫూర్తి దాయకమన్నారు. పాలకుర్తికి సంబంధించిన వ్యక్తిని పెళ్లి చేసుకొని.. ఇక్కడి నుంచి ఎన్నో పోరాటాలు చేసి... చరిత్రలో మిగిలిపోయిన ఐలమ్మ జీవితం మనకు ఎంతో ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి రవీందర్, రజక కుల సంఘం నాయకులు, వివిధ బీసీ కుల సంఘ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా రజకవీధిలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐల మ్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రజక కులానికి జనగామలో కమిటీ హాల్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, కౌన్సిలర్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్, స్థానిక కౌన్సిలర్ ఉడుగుల శ్రీలత రమేష్, మాజీ కౌన్సిలర్ ఉల్లెంగుల నవ్యశ్రీ నర్సింగ్, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, రజక సంఘం నాయకులు పట్టణ అధ్యక్షులు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, ఉత్సవ కమిటీ కన్వీనర్ ఉల్లెంగల కృష్ణ, నాయకులు నర్సయ్య, శివకుమార్, నర్సింగ్, పులివెందుల రాజు, లింగల శ్రీను, ఉల్లెంగుల మధు, కొలిపాక నర్సిం హులు, ఉల్లెంగుల శ్రీను, సారయ్య, సంపత్, రాజు, మధు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో జరిగిన వేడుకల్లో చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తదితరులు

ఐలమ్మకు ఘన నివాళి

నర్మెట/రఘునాథపల్లి/లింగాలఘనపురం/బచ్చన్నపేట: చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నర్మెట రజక సంఘం అధ్యక్షుడు ప్రజ్ఞాపురం అంజయ్య, కనకయ్య, యాదగిరి, నర్సింహులు, యాదగిరి, అంజయ్య, శ్రీనివాస్, కర్ణాకర్, ప్రవీణ్ పాల్గొన్నారు. కోమాల్ల ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ జాన్ సుందర్ రావు, ఉపాధ్యాయులు సంతోష్‌రెడ్డి, మాధవి, పుష్ప, అన్నపూర్ణ, సురేశ్, విద్యార్థులు పాల్గొన్నారు. లింగాల ఘనపురంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, ఎంపీవో రఘురామకృష్ణ, ఆర్ కిశోర్, పంచాయతీ కార్యదర్శులు రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, నాయకులు రాగల్ల ఉపేందర్, ఏదునూరి వీరన్న, నరేశ్, మంతెన కిష్టయ్య, కొలిపాక రాములు, నాగరాజు, శంకర య్య, నర్సయ్య, సోమనర్సయ్య, లీడర్ యాదగిరి, బచ్చన్నపే టలో రజక సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మినలాపురం జలంధర్, నాయకులు మినలాపురం ఎల్లయ్య, సిద్దిలింగం, బాల్‌నర్సయ్య, కుమార్, కిశోర్, అశోక్, బానుచందర్, భాస్కర్, శ్రీధర్, రాజు, అజయ్, ప్రబాకర్, అనిల్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఆయా పార్టీల ఆధ్వర్యంలో..

పాలకుర్తి రూరల్: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, తాజా మాజీ ఎంపీపీ నల్లనాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఐలమ్మ మనుమడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రాంచంద్రం, అతడి కుటుంబ సభ్యులు, ఐలమ్మ కుటుంబ సభ్యులు ఐలమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు చిట్యాల యాకయ్య, రాపర్తి మంజుల ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేశ్, చిట్యాల సోమన్న, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేశ్ రాజా, మండల కార్యదర్శి కోనుకటి కళింగ రాజు ఐలమ్మకు శ్రద్ధాంజలి ఘటించారు. వీరితోపాటు తహసీల్‌లో తహసీల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, డీటీ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐ రాకేశ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జలగం కుమార్, గడ్డం యాకసోమయ్య, బైర్ భార్గవ్, వీరమనేని యాకాంతారావు, మొగుళ్ల కుమార్, మొలుగూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

తాటికొండలో కేక్ కట్ చేసిన రజకులు

స్టేషన్ ఘన్‌పూర్/జఫర్‌గఢ్: మండలంలోని తాటికొండ గ్రామంలో రజక వృత్తిదారుల సంఘం మండల కన్వీనర్ అక్కనపల్లి అంజయ్య ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన వేడుకల్లో ఆర్డీవో డీఎస్ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే రాజయ్య బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. జఫర్‌గఢ్ మండలంలో స్థానిక గాంధీ సెంటర్లో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి యాక య్య, జిల్లా నాయకుడు జ్యోతియాకయ్య, ప్రభుత్వ జూనియ ర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మాజీ జడ్పీటీసీ రవి, మాజీ సర్పంచ్ సురేశ్, మాజీ ఎంపీటీసీ కనకం గణేశ్, ఆకుల కుమార్, చిట్టిబాబు, గుండె రంజిత్, రజక సంఘం నాయకులు అక్కనపల్లి సత్తయ్య, అక్కనపల్లి వెంకటయ్య, పొన్న శ్రీనివాస్, పొన్న రవి, ఉపేందర్, రమేశ్, శేఖర్, సత్యనారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.

కడవెండి గ్రామంలో..

దేవరుప్పుల/తరిగొప్పుల: మండలంలో కడవెండి గ్రామంలో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పైండ్ల వెంకటరమణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు పైండ్ల యాకమ్మ, దొడ్డి కొమురయ్య వారసులు దొడ్డి భిక్షపతి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్, మాజీ ఉపసర్పంచ్ నాగేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పసునూరి సుధాకర్, కాడబోయిన శ్రీనివాస్, కుమార్, భాషిపాక కుమార్, కృష్ణ, సీపీఐ నాయకులు బెజగం ఎల్లయ్య, మల్లేశ్, వెంకన్న, అంజయ్య, రవి, కృష్ణయ్య, రాములు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు. తరిగొప్పులలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, రజక సంఘం మండల అధ్యక్షుడు పాండ్యాల రాజు, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి చిలివేరు లింగం, నాయకులు జొన్నజోని సుదర్శన్ గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, దామెర ప్రభుదాస్, చెన్నూరి సంజీవ, అంకం రాజారాం, ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, వంగ రామరాజు, నూకల కృష్ణమూర్తి, ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్, భూస యాదగిరి, అంకం శ్రీనివాస్, తాళ్లపల్లి పోషయ్య గౌడ్, సాయిల్ల రాజు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మల్యాల సుధీర్, ఖాతా టోని, పాండ్యాల శ్రీనివాస్, మామిడాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మకు నివాళులర్పిస్తున్న దేవరుప్పుల మండలం కడవెండిలో రజక సంఘం, స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాజీ ఎమ్మెల్యే రాజయ్య, పాలకుర్తిలో బీఆర్ఎస్ శ్రేణులు, తాటికొండలో కేక్ తినిపించుకుంటున్న రజకసంఘం నాయకులు

బతుకమ్మకుంటలో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై సూచనలు

జనగామ, సెప్టెంబర్ 26(నమస్తే తెలంగాణ): జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురువారం ఉదయం జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంటలో మార్నింగ్ వాకింగ్ చేస్తూ వాకర్లు, ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని ఉన్నతాధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. సద్దుల బతుకమ్మ పండుగ, దసరా ఉత్సవాలకు తీసుకోవాల్సిన చర్యలు, ఏర్పాట్లపై సంబంధిత అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాకర్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, పెద్ద బతుకమ్మ వేడుక సహా దసరా ఉత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు వెంటనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ గోపయ్యను ఆదేశించారు. బతుకమ్మకుంట ప్రాంగణంలో యువకుల కోసం ఓపెన్ జిమ్, రెండు వైపులా ప్రవేశ ద్వారాలు పండుగలోపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, రాంచంద్రం, బీఆర్ఎస్ నాయకులు నారోజు రామేశ్వరాచారి, ఉల్లెంగుల సందీప్, మసియొద్దీన్ ఉన్నారు. అనంతరం డెంగ్యూ జ్వరంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మున్సిపల్ మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకుడు ధర్మపురి శ్రీనివాస్ సతీమణిని ఎమ్మెల్యే పరామర్శించారు.

వాకర్స్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడి మృతి

రవీందర్(ఫైల్)

నర్మెట, సెప్టెంబర్ 26: బీఆర్ఎస్ పార్టీ వెల్దండ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరగోని రవీందర్‌గౌడ్(44) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే ఆయన మృతితో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

కామ్రేడ్ సత్యపాల్‌రెడ్డి 8వ వర్ధంతి

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 26: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఘన చరిత్ర కలిగిన కమ్యూనిస్టు నేత గబ్బెట(గంగసాని) సత్యపాల్ రెడ్డి 8వ వర్ధంతిని గురువారం జనగామలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. సత్యపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ సత్యపాల్‌రెడ్డి తన జీవితాంతం పీడిత ప్రజల పక్షాన పోరాడారన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు పాతూరి సుగుణమ్మ, ఆకుల శ్రీనివాస్, జనార్ధన్, సోమయ్య, శ్రీశైలం, యాకూబ్, వైకుంఠం, మధు, నాగరాజు, నగేశ్, సుదర్శన్, వెంకటాద్రి, ఐలయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల కార్యదర్శిగా బాస్కుల రాజు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 26: స్టేషన్ ఘన్‌పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శిగా చాగల్లు గ్రామానికి చెందిన బాస్కుల రాజు, సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా ఇంద్రాల రంజిత్‌ను మాజీ ఎమ్మెల్యే రాజయ్య నియమించారు. తమపై నమ్మకంతో పదవులు అప్పగించిన రాజయ్యకు కృతజ్ఞతలు తెలుపుతూ, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలిచేలా కృషి చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మాజీ జడ్పీటీసీ రవి, ఆకుల కుమార్, మాజీ సర్పంచ్‌లు అనుమాల మల్లేశం, ఆగారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ రెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అక్కనపల్లి బాలరాజు, గుర్రం శ్రీను, కనకం గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వరుడి సన్నిధిలో ప్రధాన న్యాయమూర్తి

పాలకుర్తి, సెప్టెంబర్26: పాలకుర్తిలోని స్వయంభూ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామిని గురువారం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డీ రవీంద్రశర్మ దంపతులు దర్శించుకున్నారు. ఈ సంసదర్భంగా వారిని అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఈవో మోహన్‌బాబు, ఎస్సై సాయిప్రసన్నకుమార్, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డీవీఆర్ శర్మ దేవగిరి అనిల్‌శర్మ, మత్తగజం నాగరాజు తదితలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అండగా ఉంటాం

పాలకుర్తి/పాలకుర్తి రూరల్, సెప్టెంబర్26: మండలంలో ఎల్లారాయిని తొర్రూరు గ్రామంలో డబుల్ బెడ్ రూం లబ్ధిదారులకు అండగా ఉంటామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోన్‌రెడ్డి అన్నారు. గురువారం వారిని కలిసి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఝాన్సీరెడ్డిల ఆదేశాలతోనే అధికారులు లబ్ధిదారులను ఇళ్లు ఖాళీ చేయించారని చెప్పారు. గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులు వారిని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మూడు రోజుల్లో అధికారులు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని, లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్, గొనే మహేందర్, బాగాల నవీన్‌రెడ్డి, కాసోజు సమ్మయ్యచారి, కోడిశాల యాదగిరి, పెనుగొండ సోమేశ్వర్ పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం పోస్టుల మెరిట్ జాబితా విడుదల

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 26: వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్ఎం స్కీమ్ ద్వారా పలు విభాగాల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ 32 పోస్టుల భర్తీ కోసం గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా స్వీకరించిన దరఖాస్తుల్లో అర్హులైన అభ్యర్థుల మెరిట్ జాబితాను గురువారం విడుదల చేసినట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని వైద్యారోగ్యశాఖ కార్యాలయం నోటీసు బోర్డులో మెరిట్ జాబితాను ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. జిల్లా అధికారిక వెబ్‌సైట్ ఐడీ http//jangaon.telangana.gov.inలో కూడా అభ్యర్థులు మెరిట్ జాబితాను సరిచూసుకోవచ్చని సూచించారు. ఎంపికైన అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రుకరణ పత్రాలతో వ్యక్తిగతంగా ఈ నెల 28వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కార్యాలయంలో హాజరుకా వాలన్నారు.

బాక్సింగ్‌లో ఏబీవీ డిగ్రీ విద్యార్థినికి కాంస్యం

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 26: అసోంలోని గౌహతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇటీవల నిర్వహించిన ఆర్ఈసీ ఓపెన్ టాలెంట్ హంట్ యూత్ బాక్సింగ్ పోటీల్లో జనగామ ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలకు చెందిన బీఏ ఫస్టియర్ విద్యార్థిని కే అంజలి 60-65 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ నర్సయ్య తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అక్టోబర్ 6 నుంచి 13వ తేదీ వరకు హర్యానాలోని రోహతక్‌లో నిర్వహించే ఆర్ఈసీ కంబైన్డ్ నేషనల్ టాలెంట్ అండ్ యూత్ బాక్సింగ్ పోటీల్లో అంజలి పాల్గొంటుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా 45-48 కేజీల బాక్సింగ్ విభాగంలో కళాశాలకు చెందిన మరో విద్యార్థిని ఆర్ సాయి ప్రణతి ఉత్తమప్రతిభనబర్చినట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన అంజలిని కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో కోచ్ ఆనంద్ భాస్కర్ రాజు, పీడీ కల్యాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ నర్సయ్య

విద్యార్థులకు టై, బెల్టులు అందజేత

రఘునాథపల్లి సెప్టెంబర్ 26: మండలంలోని జాఫర్‌గూడెం ప్రాథమిక పాఠశాలలో జప్పారగూడెం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శాగా కైలాసం తల్లి దండ్రులుశాగా బుచమ్మ -నర్సయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు టై, బెల్టులు అందించారు. ఈ సందర్భంగా కైలాసం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బంగారు భవిష్యత్‌కు ఆలయాలని, వాటిని కాపాడుకునే బాధ్యత గ్రామానిదేనని అన్నారు.

VAAGDEVI PHARMACY COLLEGE
BOLLIKUNTA, WARANGAL - 506005
(AUTONOMOUS)
(Approved by PCI, Affiliated to JNTU, Hyderabad)
Mobile No. 7799096969 & 8886536969

NOTIFICATION FOR
B.PHARMACY, M.PHARMACY & PHARM.D.
B-CATEGORY SEATS FOR THE ACADEMIC YEAR 2024-25

Applications are invited from eligible candidate for the following courses under category B seats for the academic year 2024-25.

Courses Offered		College Code
B.Pharmacy	M.Pharm Pharmaceutical Analysis	VGPC
Pharm D.	M.Pharm Regulatory Affairs	
M.Pharm Pharmaceutics	M.Pharm Pharmacology	

Applications can be obtained from the college on all working days between 10 AM to 5 PM Filled in applications shall be submitted on or before 05-10-2024. Admissions will be made as per the guidelines issued by the Government of Telangana & JNTUH from time to time.

Sd/- Ch. Devender Reddy
Secretary & Correspondent
Date : 26-09-2024

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అభివృద్ధి పనులపై సీఎంకు విన్నవించా..

- నవంబర్ 15 నాటికి రేవంత్‌రెడ్డితో పనులను ప్రారంభిస్తా: కడియం

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబర్ 26: నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులను ఈ నెల 24న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దృష్టికి తీసుకపోయానని, ఆ పనులను నవంబర్ 15 నాటికి సీఎం చేతుల మీదుగా ప్రారంభిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా చేయాలని, కో ఎడ్యుకేషన్ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అనుమతులివ్వాలని సీఎంను కోరానన్నారు. సమస్యలు తెలుసుకుని సానుకూలంగా స్పందించి పనులకు మంజూరుతోపాటు నిధులు కూడా కేటాయిస్తానని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు. చిల్పూర్, వేలేరు మండలాల్లో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు సొంత భవనాల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి ఆధికారులను ఆదేశించినట్లు చెప్పారు. నవంబర్ 15 వరకు సీఎం చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు కడియం తెలిపారు. ఈ పనులు సంవత్సరంన్నర కాలంలో పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకువస్తానని పేర్కొన్నారు. నవంబర్‌లో రేవంత్‌రెడ్డితో స్టేష న్ ఘన్‌పూర్ మున్సిపాలిటీని ప్రకటింప చేయిస్తానన్నారు. రాష్ట్రంలో ఇప్పట్లో ఉప ఎన్నికలు రావని, వచ్చినా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం గా ఉందని కడియం అ న్నారు. కోర్టు తీర్పును, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తామని అన్నారు. తనను ఓడించేందుకు చాలా మంది ప్రయత్నించినా ప్రజలు విజ్ఞతతో గెలిపించారన్నారు. రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇల్లు అర్హులైన నిరుపేదలకు సీఎం అందించనున్నారని, వచ్చే నెల 15 నాటికి ఇందిరమ్మ కమిటీలు పూర్తి చేస్తామని, నవంబర్ 15 నాటికి అర్హులను ఎంపిక చేసి, డిసెంబర్ 15 నుంచి ఇందిరమ్మ ఇళ్ల పనులను ప్రారంభిస్తామన్నారు. త్వరలో స్మార్ట్ రేషన్ కార్డు అందించి దాని ద్వారానే ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, కట్టా మనోజ్‌రెడ్డి, జీడి రమేశ్, బూర్ల శంకర్, పొట్లపల్లి శ్రీధర్ రావు, గన్ను నర్సింహులు, తెల్లాకుల రామకృష్ణ, కొలిపాక సతీశ్, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ఉద్యోగులకు డీఏ వెంటనే విడుదల చేయాలి

జనగామ రూరల్/జనగామచౌరస్తా, సెప్టెంబర్26: ఉద్యోగులకు ప్రభుత్వం బకాయిపడిన డీఏలు వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని చౌడారం, మరిగడి, గానుగుపహాడ్, వెంకిర్యాల పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీ ఉపాధ్యాయులతో కూడా రెగ్యు లర్ వారితో సమానంగా పని చేయించుకొని కన్సాలిడేటెడ్ వేతనాలు చెల్లిస్తూ వెట్టి చాకిరీ చేయిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య, మండల అధ్యక్షుడు గణేశ్, ప్రధాన కార్యదర్శి కనకయ్య, రాజిరెడ్డి, శ్రీనివాస్, సత్యవర్ధన్ రెడ్డి, మధు, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబసభ్యులకు పరామర్శ

చిల్పూరు,సెప్టెంబర్ 26: మండలంలో క్రిష్ణాజిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సాదం మల్లేశ్ తల్లి అయిలమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పూలమాల వేసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రవి, మార్కెట్ కమిటీ మ